ప్రభాత జయభేరి
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
13-06-2024
గురువారం
మల్కాజిగిరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
సంపుటి : 01 | సంచిక : 292 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..

ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం

అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత

jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889

JB జయభేరి

# 100 డేస్ ప్లాన్ లో మోడీ



జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 12:

బీజేపీ అధినేత నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల ప్రచారానికి ముందు, నరేంద్ర మోడీ మోడీ 3.0 ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. ఆయన కొన్ని చోట్ల ప్రస్తావించారు. ఇప్పుడు మోడీ మంత్రివర్గం ఈ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేస్తోంది. అయితే ఈ వంద రోజుల్లో పెద్ద నిర్ణయం తీసుకోనున్నారు.మోదీ ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల ఉపసంహరణ ఇంకా ముందుకు సాగలేదు. ఇప్పటి వరకు ప్రభుత్వం పెద్దగా సాధించలేదు. అయితే ఇప్పుడు మోడీ ప్రభుత్వం మొదటి 100 రోజుల్లో తన ఎజెండా కింద కొన్ని పెద్ద అడుగులు వేయబోతోంది. ఈ 100 రోజుల్లో ఏం జరుగుతుందనే ఊహాగానాలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. సీనియర్ వర్గాల నుండి వచ్చిన నివేదికల ప్రకారం, ప్రభుత్వం IDBI బ్యాంక్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (SCI)లో తన వాటాను తగ్గించుకుంటుంది.ప్రభుత్వం మొదటి 100 రోజుల్లో పెట్టుబడుల ఉప సంహరణపై దృష్టి సారిస్తుంది. ప్రధానంగా ప్రభుత్వ జాబితాలో ఐడీబీఐ బ్యాంక్, షిప్పింగ్ కార్పొరేషన్ ఉన్నాయి. గతేడాది ఎన్నికల సంవత్సరం. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని కోల్డ్ స్టోరేజీలో పెట్టింది. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ప్రభుత్వానికి 63.75 శాతం వాటా ఉంది. అలాగే, ఐడీబీఐ బ్యాంక్ డిజిన్వెస్ట్ మెంట్ ప్రక్రియ చాలా కాలంగా నిలిచిపోయింది. ఈ బ్యాంకులో ప్రభుత్వానికి 49.29 శాతం వాటా, ఎల్ఐసికి 45.48 శాతం వాటా ఉంది. ఐడీబీఐ బ్యాంక్‌లో తన మొత్తం వాటాను విక్రయించాలని ప్రభుత్వం భావిస్తోంది.NMDC స్టీల్ లిమిటెడ్, BEML, HLL లైఫ్‌కేర్ కూడా ప్రభుత్వ జాబితాలోని పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్. అంతకుముందు 2022లో ప్రభుత్వం ఎయిర్ ఇండియా, నీలాచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (NINL)లో తన వాటాను విక్రయించింది. స్టాక్ మార్కెట్‌లో షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మంచి పనితీరును కనబరుస్తోంది. గత నెలలో షేరు ధర 19 శాతం, ఏడాదిలో 134 శాతం పెరిగింది.

# చంద్రబాబు ప్రమాణస్వీకారం
## నారా చంద్రబాబు నాయుడు అనే నేను...



జయభేరి, అమరావతి :

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు, రాష్ట్రవిభజన తరువాత రెండు సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అరుదైన ఘనతను సాధించారు. మొన్నటి వరకు మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చరిత్రను తిరగరాస్తూ తాజా గా నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఏపీ ముఖ్యమంత్రిగా ఉదయం 11.27 నిమిషాలకు సింహలగ్నంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణస్వీకార మహోత్సవానికి దేశ ప్రధాని మోదీతో పాటు ముఖ్యశాఖల కేంద్ర మంత్రులు హాజరయ్యారు. 2014లో తెలంగాణ నుంచి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏపీ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2019 నుంచి 2024 వరకు ప్రతిపక్ష నేతగా ప్రజల్లో తిరుగుతూ వారి కష్టసుఖాల్లో పాల్పంచుకున్నారు. 2024లో తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సంచ లన విజయాన్ని సాధించి నాలుగోసారి ముఖ్యమంత్రి గా రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టారు. ఇప్పటి వరకు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగిన ఏకైక తెలుగు నాయకుడిగా చరిత్ర ఉన్న నేపథ్యంలో మరోసారి సీఎం పదవిని చేపట్టి తన రికార్డును తానే తిరగరాసుకున్నారు.



# రేషన్ కార్డుల కసరత్తు

జయభేరి, హైదరాబాద్, జూన్ 12:

తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు జారీపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటన చేశారు. రేషన్ కార్డుతో ఆరోగ్యశ్రీ, పింఛన్, ఫీజు రీయింబర్స్మెంట్, ఇతర ప్రభుత్వ పథకాలు ముడిపడి ఉన్నాయి. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో రేషన్ కార్డుల జారీపై కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మూడు నెలల తర్వాత రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. దీంతో సామాన్యులకు డబ్బు ఆదా అవుతుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలోనే తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేబినెట్ భేటీలో ఈ విషయంపై చర్చించామని, విధి విధానాలు రూపొందిస్తున్నామన్నారు. రేషన్ కార్డుదారులకు 3 నెలల తర్వాత


...మిగతాది 2 లో

# తెలంగాణలో కొత్త మద్యం

జయభేరి, హైదరాబాద్, జూన్ 12 :

తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లు రాబోతున్నాయన్న వార్తతో మందుబాబులు హర్షం వ్యక్తం చేశారు. కానీ.. ఆయా బ్రాండ్లపై నిరసనగా సోషల్ మీడియాలో మీమ్ లు రావడంతో.. వాటిని తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. మద్యం ప్రియుల నుంచే కొత్త బ్రాండ్లపై వ్యతిరేకత

...మిగతాది 2 లో







# మరో యాత్రకు రాహుల్

జయభేరి, లక్నో, జూన్ 12:

సార్వత్రిక సమరంలో ఫలితాలు దాదాపు తారుమారయ్యాయి. మూడో సారి ప్రధానిగా అధికారం చేపట్టనున్న మోదీకి ఈ ఎన్నికలు చక్కని గుణపాఠం చెప్పాయి. ముఖ్యంగా మత రాజకీయాలు, మత విద్వేషాలతో ఓట్లు రావన్న సంగతి ఇప్పటికైనా బీజేపీ నేతలు గుర్తించాలని రాజకీయ విమర్శకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా యూపీలోనే బీజేపీకి మెజారిటీ స్థానాలు తగ్గిపోయాయి. అనూహ్యంగా కాంగ్రెస్ కూటమికి అత్యధిక సీట్లు వచ్చాయి. ఈ ప్రభావం యూపీలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై పడినా ఆశ్చర్యపోనక్కర్లేదు. అందుకే రాహుల్, అఖిలేష్ ఆధ్వర్యంలో యూపీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు కాంగ్రెస్ కూటమి సిద్ధం అవుతోంది. మొత్తం యూపీలోని 403 అసెంబ్లీ నియోజకవర్గాలలో 'ధన్యవాద్ యాత్ర' పేరిట ఈ యాత్ర ఉండబోతోంది. ఈ ధన్యవాద్ యాత్ర 15న

...మిగతాది 2 లో

# ఆర్టీసీ బస్సులో టికెట్ కొని ప్రయాణం చేసిన భట్టి విక్రమార్క

జయభేరి, ఖమ్మం:

ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్ మండలం జగన్నాధపురం వరకు భట్టి విక్రమార్క సామాన్యుడిగా ప్రయాణం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహాలక్ష్మి పథకం అమలవుతున్న వివరాలను ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం చాలా బాగుంది, ఆర్థికంగా వెసులుబాటు అవుతుందని డిప్యూటీ సీఎం భట్టితో మహిళలు ఆనందం వ్యక్తం చేసారు. నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ అనంతమ్మతో ముచ్చటిస్తూ కరెంటు మంచిగా వస్తుందా? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు? బడి గుడి పెళ్లి పేరంటాలకు ఉచిత బస్సులు వెళ్లడం వల్ల ఆర్థికంగా కొంత పెసరబాటు అవుతున్నదని డిప్యూటీ సీఎంతో వెల్లడించారు. పల్లె వెలుగు బస్సులో మహాలక్ష్మి వ్రత కలిసి ప్రయాణించడం చాలా సంతోషంగా ఉంది. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు

...మిగతాది 2 లో



# అప్పుడు హీరో హీరోయిన్లు...
## ఇప్పుడు మంత్రి, ఎంపీలు...

జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 12:

సినిమాలు, రాజకీయాలు ఒకదానికి ఒకటి పెనవేసుకుని ఉంటాయనే విషయం అందరికీ తెలిసిందే. సినిమా వాళ్లు రాజకీయాల్లోకి రావడం,, పొలిటీషియన్స్ సినిమాలు చేయడం ఇప్పుడు సర్వ సాధారణం. ఇప్పుడు చెప్పబోయే అలాంటి ఓ అసక్తికరమైన విషయం తాజా లోక్‌సభ ఎన్నికల్లో జరిగింది. బాలీవుడ్‌లో ఓ సినిమాలో హీరో హీరోయిన్లుగా నటించిన రొమాన్స్ చేసిన ఓ జంట పార్లమెంట్ సభ్యులు అవడమే కాక, అందులో ఒకరు మంత్రి కావడం గమనార్హం. ఈ జంటే చిరాగ్ పాశ్వాన్ (, కంగనా రనౌత్ ఇందులో కంగనా రనౌత్ మొదటి సారి ఎంపీగా ఎన్నికవ్వగా పాశ్వాన్ మూడోసారి లోక్‌సభకు ఎన్నికవడమే కాకుండా మినిష్టర్‌గా బాధ్యతలు చేపట్టడం విశేషం.2011లో వచ్చిన మిలే నా మిలే హమ్ అనే చిత్రంతో అప్పటికే

...మిగతాది 2 లో



▶▶ మొదటిపేజీ తరువాయి

## మరో యాత్రకు రాహుల్

ముగుస్తుంది. ఈ యాత్రలో కూటమి సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. యాత్రలో భాగంగా సమాజాంలోని పలు వర్గాలకు చెందిన వారికి రాజ్యాంగం కాపీలను బహుకరించనున్నారు.యూపీలో మొత్తం 80 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. ఇక కాంగ్రెస్ కూటమి ఏకంగా 43 సీట్లు కైవసం చేసుకోగా బీజేపీ 33 సీట్లకే పరిమితం అయింది. సమాజ్ వాదీ పార్టీ 37.. కాంగ్రెస్ 6 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ కంచుకోట రాయ్ బరేలీ నుంచి రాహుల్ గాంధీ ఘన విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో బీజేపీ 62 సీట్లు గెలుచుకోగా.. ఎస్పీ ఒక స్థానం, కాంగ్రెస్ 5 స్థానాల్లోనే గెలుపొందింది.యూపీలో బీజేపీ కూటమి ఓటమికి బలీయమైన కారణం ఆ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం రెండూ ఆర్థిక వ్యవస్థ పరిస్థితిని చర్చనీయాంశంగా చేశాయి. అధికారిక లెక్కల ప్రకారం 2017 నుంచి 2021 వరకూ యూపీ ఆర్థిక వ్యవస్థ యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలో ఆశించిన స్థాయిలో రాణించలేదు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి కేవలం 1.95 శాతం చొప్పున మాత్రమే వృద్ధి సాధించింది. ఇక తలసరి ఆదాయ వృద్ధి సంవత్సరానికి 0.43 శాతం మాత్రమే. అంతకు ముందు అంటే 201217 మధ్యకాలంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి సంవత్సరానికి 6.92 శాతం చొప్పను పెరగింది. 200712 మధ్య కాలంలో బీఎస్పీ అధినేత్రి మాయావతి కాలంలో 7.28 శాతం చొప్పన పెరిగింది. యోగా అధిత్యనాథ్ హయాంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పటికీ నేరస్థుల పై యోగి అనుసరించిన విధానం పౌర హక్కులకు భంగం కలిగించే రీతిలో ఉన్నాయయి విమర్శలొచ్చాయి. పైగా యోగికి బుల్డోజర్ బాబాగా అపఖ్యాతి వచ్చింది. నేరస్థుల ఇళ్లపై బుల్డోజర్ పంపి కూల్చివేయడం వంటి చర్యలు అన్నీ బీజేపీపై వ్యతిరేకత పెంచేలా చేశాయియూపీలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా యమునా, గంగ ఎక్స్‌ప్రెస్ వే, సనౌటా-పుర్కాజీ ఎక్స్‌ప్రెస్ వే, వారణాసి -నోయిడాల మధ్య ఎనిమిది లేన్ల రహదారి వంటి అనేక భారీ ప్రాజెక్టులు మొదలయ్యాయి. అలాగే కుశినగర్, జేవార్‌ల వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికీ ప్రణాళిక సిద్ధమైంది. కానీ, ఈ రెండింటికీ బీజం పడ్డది మాయావతి కాలంలో అఖిలేశ్ ఈ ఆలోచనలను కొనసాగించారు. మొత్తం మీద 2024 ఎన్నికలు హిందూత్వ భావజాలానికీ, సామాజిక న్యాయాన్ని కోరే మండల్ వర్గాలకూ మధ్య హోరాహోరీగానే సాగింది. రాముడి చుట్టూ తిరిగిన రాజకీయాలను కాస్తా ప్రజల జీవనోపాధి సమస్యల వైపు మళ్లించిన ఘనత 'ఇండియా' కూటమికి దక్కుతుంది. ఇంకోలా చెప్పాలంటే 2014 తరువాత మొదటిసారి బీజేపీ మతతత్వ పాచిక పారలేదని చెప్పాలి.

## అప్పుడు హీరో హీరోయిన్లు...

దేశ రాజకీయాల్లో మంచి పేరున్న ఎల్జేపీ పార్టీ అధ్యక్షుడు రామ్ విలాస్ పాశ్వాన్ కుమారుడు చిరాగ్ పాశ్వాన్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు. అతని సరసన అప్పటికే నాలుగైదు సినిమాల్లో నటించిన కంగనా రనౌత్ కథానాయికగా నటించింది.ఈ జంటపై రెండు మూడు పాటలు కూడా ఉండగా ఈ సినిమా ప్రేక్షకులను ఏమాత్రం మెప్పించలేక పోయింది. ఈ చిత్రం తర్వాత చిరాగ్ పాశ్వాన్ తన తండ్రికి మద్దతుగా రాజకీయాల్లోకి వెళ్లి 2014లో ఎంపీ అయి పూర్తి స్థాయి రాజకీయాల్లో బిజీ అయ్యారు. తండ్రి మరణానంతరం తమ ఎల్జేపీ పార్టీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ పార్టీని ముందుండి నడుపుతున్నారు. తాజాగా జరిగిన ఎలక్షన్‌లో మరోసారి ఎంపీగా విజయం సాధించిన ఆయన కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.ఇక కంగనాఆ తర్వాత అదే సంవత్సరం వచ్చిన తను వెడ్స్ మను సినిమాతో స్టార్‌గా ఎదిగి జాతీయ అవార్డులు సైతం గెలుచుకుంది. ఆ తర్వాత బాలీవుడ్‌లో బిజీయెస్ట్ తారగా మారి వరుస సినిమాలతో దూసుకుపోయింది.అంతేకాక బాలీవుడ్‌పై, అడపాదడపా శివసేన వంటి పార్టీలపై తన కామెంట్స్‌తో వార్తల్లో నిలిస్తూ వచ్చిన బీజేపీలో చేరిన కంగనా ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్ నుంచి ఎంపీగా గెలిచి పార్లమెంట్ లో అడుగుపెట్టింది. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాశ్వాన్, కంగనాలు ఎంపీ హోదాలో కలుసుకుని ఒకరికొకరు అప్యాయంగా పలకరించకున్నారు. ఈ సందర్భంగా వారిద్దరు కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీబడియాలో బాగా వైరల్ కూడా అయ్యాయి. ఈజంట కలిసి నటించిన మిలే నా మిలే హమ్ అనే చిత్రం ప్రస్తుతం యూ ట్యూబ్‌లో అందుబాటులో ఉన్నది. ఆసక్తి ఉన్నవారు చూడొచ్చు.

## రేషన్ కార్డుల కసరత్తు

సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈలోపు కొత్త రేషన్ కార్డులు కూడా జారీ చేస్తామన్నారు. సన్నవడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చేందుకు మంత్రి వర్గ భేటీలో నిర్ణయం తీసుకున్నామన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను పేద, మధ్యతరగతి వారే లక్ష్యంగా అమలు చేస్తారు. సంక్షేమ పథకాల అర్హులను రేషన్ కార్డుదారుల ఆధారంగా గుర్తిస్తారు. సంక్షేమ పథకాలతో పాటు విద్యా, వైద్య సేవలకు రేషన్ కార్డు చాలా ముఖ్యం. దీంతో అర్హులు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తుంటారు. తెలంగాణ గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డులు జారీ అవ్వలేదు. దీంతో అర్హులై ఉండి కూడా చాలా మంది సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రజాపాలన ద్వారా అర్హుల నుంచి సమాచారం సేకరించిన విషయం తెలిసింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులకు ఈకైవీసీ తప్పనిసరి చేసింది కేంద్రం. జూన్ 30తో ఈ కేవైసీ గడువు ముగుస్తుంది. ఇప్పటికే ఈకేవైసీకి గడువును చాలా సార్లు పొడగిస్తూ వచ్చింది కేంద్రం. ఈ కేవైసీ పూర్తిచేయకపోతే రేషన్ సరుకులు నిలిపివేస్తారు. సాంకేతిక కారణాల వల్ల రేషన్ కేంద్రాల్లో చాలా మంది ఈకేవైసీలో సమస్యలు వస్తున్నాయి. ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోకపోవడమే ఈ సమస్యలు వస్తున్నాయని డీలర్లు చెబుతున్నారు. ఏడు నెలలుగా రాష్ట్రంలో ఈ కేవైసీ ప్రక్రియ చేపట్టినా ఇంకా 100 శాతం పూర్తి కాలేదని అధికారులు తెలిపారు. ఆధార్ సమస్యల వల్ల కేవైసీ అప్ డేట్ ఆలస్యం ఉందని, జనాలు ఆధార్ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. ఆధార్ కేంద్రాలు తక్కువగా ఉండడంతో జనాలు ఈ కేంద్రాల ముందు బారులు తీరుతున్నారు.

## తెలంగాణలో కొత్త మద్యం

వ్యక్తమవుతుండటంతో ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు సమాచారం. బేవరేజెస్ కార్పొరేషన్ 5 కొత్త మద్యం కంపెనీలకు ఇచ్చిన లైసెన్సులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.కొత్తగా వచ్చే బీర్ బ్రాండ్లపై నెటిజన్ల నుంచి, మందుబాబుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మీమ్ లతో సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చ జరగడంతో.. కొత్తకంపెనీలకు ఇవ్వాల్సిన అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా ఆపివేసినట్లు సమాచారం. రాష్ట్రం కొత్త బీర్లను సరఫరా చేసేందుకై బేవరేజెస్ కార్పొరేషన్ 5 కొత్త కంపెనీలకు అనుమతులిచ్చింది. ఈ 5 కంపెనీలు 27 రకాల బీర్లను ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యాయి. అయితే.. లైసెన్సులు పొందిన కంపెనీలు సరైన నేపథ్యం లేకపోవడంతో పాటు కల్తీ మద్యాన్ని అమ్ముతున్నట్లుగా కథనాలు రావడంతో వ్యతిరేకత వ్యక్తమైంది.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయా కంపెనీల ప్రతినిధులతో వాటికిచ్చిన అనుమతుల్ని నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. రాష్ట్రంలోకి కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న ప్రచారాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ఖండించారు. కొత్త బ్రాండ్ల కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదన్న ఆయన .. గత ప్రభుత్వమే అనేక శాఖల్లో బిల్లుల్ని పెండింగ్ లో ఉంచిందన్నారు. ఆ బిల్లులు పెండింగ్ లో ఉండటం వల్లే కంపెనీలు బీర్ల సరఫరా ఆపి ఉండొచ్చని.. అంతే తప్ప కృత్రిమ కొరత మాత్రం లేదన్నారు.ఇదిలా ఉండగా.. తెలంగాణలో మద్యం ధరలను పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక స్పిరిట్ ధరలను పెంచడం తొలిసారి అయితే.. గడిచిన ఐదేళ్లలో ఇది మూడోసారి. బీఆర్ఎస్ హయాంలో 2022లో బీర్, ఫారిన్ లిక్కర్ ధరలను పెంచింది. అంతకుముందు మే 2020, కోవిడ్ - 19 లాక్ డౌన్ సమయంలో కేసీఆర్ సర్కార్ మద్యం రేట్లను పెంచింది.

## ఆర్టీసీ బస్సులో టికెట్ కొని ప్రయాణం చేసిన భట్టి విక్రమార్క

చాలా సంతోషంగా ఉన్నారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నది కొత్తగా 300 పైగా బస్సులు కొనుగోలు చేశారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతున్నది. సీతారామ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణికుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నది. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నాము. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# బాబు కేబినెట్.. అన్ని వర్గాలకు సమన్యాయం




✍ **జయభేరి, విజయవాడ, జూన్ 12 :**
ఆంధ్రప్రదేశ్ కొత్త మంత్రివర్గం కొలువు తీరింది. నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడు వివిధ సమీకరణాలతో తన కేబినెట్ కూర్పు చేశారు. గతానికి భిన్నంగా ఈసారి కొత్తవారికి ఎక్కువ మంత్రి పదవులు ఇచ్చారు. కేబినెట్ లో బీసీలకు, మహిళలకు ప్రాధాన్యం కల్పించారు. సీనియర్లు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి సహా 8 మంది బీసీ నేతలకు అవకాశం ఇచ్చారు. మహిళల్లో టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవితకు మంత్రి పదవి వరించింది.

**కాపు, కమ్మ సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యం**
కొత్త కేబినెట్ లో చంద్రబాబు కాపు, కమ్మ సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యం ఇచ్చారు. రెండు సామాజికవర్గాలకు చెరో నాలుగు పదవులు కేటాయించారు. కాపుల్లో పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, పవన్, దుర్గేష్ మంత్రి పదవులు రానున్నాయి. కమ్మ సామాజిక వర్గంలో పయ్యావుల కేశవ్, నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, గొట్టిపాటి రవికుమార్‌కు అవకాశం దక్కింది.

**ఇతర వర్గాలకు కేటాయింపులు ఇలా**
ప్రధాన వర్గాలకు పదవులు కేటాయిస్తూనే ఇతర వర్గాలకు చంద్రబాబు తన కేబినెట్ లో స్థానం కల్పించారు. రెడ్డి సామాజిక వర్గంలో సీనియర్ నేత ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎం.రాంప్రసాద్‌రెడ్డికి మంత్రులుగా అవకాశం కల్పించారు. ఎస్సీ కోటాలో డోలా బాలవీరాంజనేయస్వామి, వంగలపూడి అనిత, ఎస్టీ కోటాలో గుమ్మడి సంధ్యారాణికి మంత్రి పదవులు దక్కాయి. ముస్లింల నుంచి మాజీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఆర్య వైశ్య వర్గం తరపున టీజీ భరత్‌కు మంత్రి పదవులు వరించాయి.

**తొలిసారి గెలిచిన 10 మందికి మంత్రి పదవులు**
చంద్రబాబు తన మంత్రి వర్గంలో తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన 10 మందికి చోటు కల్పించారు. వీరిలో నారా లోకేష్, పవన్ కళ్యాణ్ సైతం ఉన్నారు. గతంలో నారా లోకేష్ ఎమ్మెల్సీగా పనిచేసిన సంగతి తెలిసిందే. మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్, రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, రామచంద్రాపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్, కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్, నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, గజపతినగరం ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్, సాలూరు ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి తొలిసారి గెలవగా వారికి మంత్రి పదవులు దక్కాయి.

**తొలిసారి మంత్రి పదవి దక్కించుకున్న సీనియర్లు**
పార్టీ కోసం పని చేసిన సీనియర్లు పలువురికి చంద్రబాబు మంత్రి పదవులు ఇచ్చారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, పాయకరావుపేట వంగలపూడి అనిత, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్, కొండేపి డోలా బాలవీరాంజనేయస్వామి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి, బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి పలు మార్లు ఎమ్మెల్యేలుగా గెలిచారు. వీరికి మొదటిసారి మంత్రివర్గంలో చోటు దక్కింది.

**సీనియర్ మంత్రులు వీరే**
గతంలో మంత్రులుగా పనిచేసిన ఆరుగురికి చంద్రబాబు కొత్త కేబినెట్‌లో చోటు దక్కింది. టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు, మచిలీపట్నం ఎమ్మెల్యే కొల్లు రవీంద్ర, నెల్లూరు ఎమ్మెల్యే పి.నారాయణ, నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండీ ఫరూక్, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, నూజివీడు ఎమ్మెల్యే కొలుసు పార్థసారధికి మంత్రి పదవులు వచ్చాయి. వీరంతా గతంలో మంత్రులుగా చేశారు.

**పార్టీలు, జిల్లాల వారీగా ఇవే**
ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో 25 మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. 21 మంది ఎమ్మెల్యేలున్న జనసేన పార్టీ మూడు, 8 మంది ఎమ్మెల్యేలున్న బీజేపీకి ఒకటి, 135 స్థానాలున్న టీడీపీకి సీఎం సహా 21 మంత్రి పదవులు దక్కాయి.
ఉమ్మడి జిల్లాలవారీగా లెక్క చూస్తే గుంటూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలకు అత్యధికంగా మూడేసి మంత్రి పదవులు దక్కాయి. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, నెల్లూరు, విజయనగరం, ప్రకాశం జిల్లాలకు రెండేసి మంత్రి పదవులు ఇచ్చారు.
చిత్తూరు జిల్లాలో సీఎం చంద్రబాబుకు తప్ప మరెవరికీ అవకాశం దక్కలేదు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలనుంచి కూడా ఒక్కొక్కరికే చాన్సు దక్కింది. అయితే ఈ సారి అనూహ్యంగా శాసనమండలి నుంచి ఎవరికి మంత్రి పదవి ఇవ్వలేదు

# తెలంగాణలో దర్యాప్తులు స్పీడప్...

✍ **జయభేరి, హైదరాబాద్, జూన్ 12:**
తెలంగాణలో నోటీసులు.. విచారణలు.. ఆరోపణలు, అనుమానాలపై దర్యాప్తులు. మేడిగడ్డ నుంచి మొదలు పెడితే.. అన్ని శాఖల్లో జరిగిన అవకతవకలపై విచారణలను నడుస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో ఇదే నడుస్తోంది. ఇన్నాళ్లు అదిగో.. ఇదిగో అన్న ప్రచారాలు ఇప్పుడు నిజాలవుతున్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ పాలన. అభివృద్ధి మాట ఏమో కానీ.. అరాచకాలు, అక్రమాలు, అవినీతికి కేరాఫ్‌గా నిలిచాయి. ఇది మేం అంటున్న మాట కాదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలు.. చెబుతున్న మాటలు.. తాము కేవలం మాటలు మాత్రమే చెప్పం. అన్నింటిని వెలికితీస్తాం.. బీఆర్ఎస్ నేతల బాగోతాలను బయటపెడతాం అంటూ ప్రభుత్వ పెద్దలు ఇప్పటికే చెప్పారు. చెప్పినట్టుగానే విచారణ కమిషన్‌లకు ఆదేశించారు. ఇప్పుడు ఆ విచారణలు మొదలయ్యాయి.ఫస్ట్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి వద్దాం.. ఈ ప్రాజెక్ట్‌లోని మూడు కీలక బ్యారేజ్‌లు ఇప్పుడు ఎందుకు పనికి రాకుండా పోయాయి. మేడిగడ్డ కుంగిపోయింది. ప్రస్తుతం అక్కడ రిపేర్లు కూడా కొనసాగుతున్నాయి. బట్ అసలు ఈ పరిస్థితి ఎందుకొచ్చింది? అనే దానిపై జస్టిస్ పీసీ ఘోష్ హెడ్‌గా ఓ కమిషన్ విచారణ జరుపుతోంది. అయితే ఈ కమిషన్ డెడ్‌లైన్ ఈ నెల 30తో ముగుస్తుంది. మరి విచారణ పూర్తైందా? దీనికి ఆన్సర్ నో అనే చెప్పాలి. నెల రోజులైంది ఈ కమిషన్ విచారణ ప్రారంభించింది. ఈ టైమ్‌లో ప్రాజెక్ట్‌ను విజిట్ చేసింది కమిషన్.. ఇప్పటి వరకు 54 ఫిర్యాదులు అందాయి. అందులో నష్టపరిహారానికి సంబంధించినవి కూడా ఉన్నాయి. అధికారులను విచారిస్తున్నారు. సో విచారణ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని చెప్పాలి. అంటే డెడ్‌లైన్ లోపు విచారణ పూర్తి కాదు. ఇదే విషయాన్ని చంద్రఘోష్ కూడా చెబుతున్నారు. అసలు విషయాలు, నిజాలు తెలుసుకోకుండా పూర్తి నివేదిక ఇవ్వలేమంటున్నారు ఆయన.. అంటే కమిషన్ డెడ్‌లైన్ ఎక్స్‌టెండ్ అవ్వడం కన్ఫామ్ అనే చెప్పాలి.బట్ జస్టిస్ పీసీ ఘోష్ బ్యారేజీల పరిశీలిస్తూనే.. బాధ్యులపై ఫోకస్ చేస్తున్నారు. ప్లానింగ్, డిజైన్స్, కన్‌స్ట్రక్షన్స్‌తో పాటు.. టెయిల్ వాటర్, షూటింగ్ వెలాసిటీపై ఆరా తీస్తుంది.
దీనికి సంబంధించి ప్రాజెక్ట్ ఇంజనీర్స్‌తో ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటుంది. అటు నిర్మాణ సంస్థల ప్రతినిధులపై కూడా ప్రశ్నల వర్షం కురిపిస్తోంది కమిషన్.. అసలు బుంగలు ఎలా పడ్డాయి? ఎందుకు పడ్డాయి? ఎవరి నిర్లక్ష్యం దీనికి కారణం? ఇలా ప్రతి ఒక్క విషయంపై ఫోకస్ చేస్తుంది కమిషన్.. ప్రస్తుతం అధికారులు, నిర్మాణసంస్థల వరకు వెళ్లింది కమిషన్. మరి ముందు ముందు ఎవరి మెడకు చుట్టుకుంటుందో చూడాలి. నెక్ట్స్ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలు, వాటి కోసం చేసిన అప్పులు.. దీనిపై కూడా జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిషన్ కూడా విచారణ జరుపుతోంది. ఈ కమిషన్ కూడా దర్యాప్తును స్పీడప్ చేసింది. ప్రస్తుత,




మాజీ అధికారులను విచారిస్తూనే ఉంది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం..చత్తీస్‌గడ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై కమిషన్ మెయిన్‌గా ఫోకస్ చేసింది. ఇంధనశాఖ మాజీ కార్యదర్శి అర్వింద్ కుమార్.. మాజీ ట్రాన్స్‌జెన్కో సీఎండీ ప్రభాకర్ రావుపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే ప్రస్తుతం తాజా, మాజీ ఉన్నతాధికారులకు మాత్రమే నోటీసులు జారీ అయ్యాయి ఇక ముందు ముందు మరింత మందికి ఈ నోటీసులు, విచారణలు విస్తరించనున్నాయి.ఇక గొర్రెల స్కామ్ అప్‌డేట్ ఏంటో తెలుసా? ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన మాజీ పశుసంవర్ధక శాఖ ఎండీ రాంచందర్ నాయక్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ OSD కల్యాణ్‌ను ఏసీబీ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. మూడు రోజుల పాటు వారిని కస్టడీకి పర్మిషన్ ఇచ్చింది నాంపల్లి కోర్టు.. మీకు తెలుసుగా.. గొర్రెల పంపిణీలో ఏకంగా 700 కోట్ల అవినీతి జరిగిందని ఏసీబీ చెబుతోంది. గొల్ల కురుమలకు బదులుగా.. ప్రైవేట్ వ్యక్తుల అకౌంట్స్‌లోకి నిధులు మళ్లించి డబ్బును దోచేశారు.
ఇప్పటి వరకు మొత్తం 10 మంది నేతలను గుర్తించగా.. ఆరుగురిని అరెస్ట్ చేశారు. అయితే ఇప్పుడు ఏసీబీ విచారణతో మరికొంత మంది పెద్దల పేర్లు బయటికి వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే ప్రస్తుతం కస్టడీలో ఉన్న వారిలో ఒకరు మాజీ మంత్రి OSD కాబట్టి.. ఆయన మెడకు ఈ కేసు చుట్టుకుంటుందా? అనే అనుమానాలు కనిపిస్తున్నాయి. స్కామ్ అయినా.. అవినీతి ఆరోపణలు అయినా.. అన్నింటి రూట్స్ కూడా బీఆర్ఎస్ పాలనలోనే ఉన్నాయి. అరెస్ట్ అయినవారు.. విచారణతో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కూడా అప్పటి అధికార పార్టీగా ఉన్న బీఆర్ఎస్ పెద్దలు, నేతలే ఉన్నారు. మొత్తంగా చూస్తే విచారణ మాత్రం చాలా వేగంగా జరుగుతుంది. మరి ఇవి ఓ ముగింపు దశకు వచ్చే సరికి మరేంత మంది జాతకాలు మారతాయనేది చూడాలి. ఇప్పటికే డొంక కదలడమైతే ప్రారంభమైంది.. ఇదైతే కన్ఫామ్.

**పవర్ నోటీసులపై కిం కర్తవ్యం**
6 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అంతకన్నా ఘోర పరాభవంతో చతికిల బడిన తెలంగాణ ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు నోటీసులు అందాయి. ఆయన సీఎంగా ఉన్న సమయంలో విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలకు సంబంధించి ఈ నోటీసులు జారీ అయ్యాయి. 'విద్యుత్ కొనుగోళ్లలో మీ పాత్ర ఏమిటి' అని పవర్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. 2024, జూన్ 30వ తేదీ లోపు సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. భద్రాద్రి, యాదాద్రి, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ ఒప్పందాలపై అప్పటి సీఎంగా ఉన్న కేసీఆర్ పాత్రపై కమిషన్ అనుమానాలు వ్యక్తం చేసింది. లోగుట్టుపై ఉన్న సందేహాలకు కేసీఆర్ సమాధానం చెప్పాలని కమిషన్ పేర్కొంది.
విద్యుత్ ఒప్పందాలపై మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు అర్వింద్, ఎస్కే.జోషి, సురేశ్ చందా, అజయ్ మిశ్రా సహా 25 మందికి నోటీసులు ఇచ్చినట్లు కమిషన్ చైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డి తెలిపారు. జూన్ 15 వరకు తాము వివరణ కోరామని, కేసీఆర్ గడువు కోరడంతో జూన్ 30 వరకు పెంచామని తెలిపారు.పవర్ కమిషన్ నోటీసులపై బీఆర్ఎస్ నేతలు స్పందించినట్లు తెలుస్తోంది. జూన్ 30వ తేదీలోపు సమాధానం ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈమేరకు కేసీఆర్ గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులకు సూచించినట్లు సమాచారం. ఈమేరకు అధికారుల నుంచి పూర్తి సమాచారం తెప్పించుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు జూన్ 30 వరకు కాకుండా జూలై 30 వరకు సమయం ఇవ్వాలని కేసీఆర్ కమిషన్‌ను కోరారు.కేసీఆర్ ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోయినా.. అసంపూర్తిగా ఉన్నా.. నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించినా విచారణకు పిలిచే అవకాశం ఉంది. ఈమేరకు తాజా నోటీసుల్లో కమిషన్ స్పష్టంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో కేసీఆర్ పూర్తి వివరాలతో సమాధానం ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు కేసీఆర్‌కు నోటీసులు అందడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ, కేసీఆర్ తనయ కవిత తిహార్ జైల్లో ఉన్నారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మెడకు ఉచ్చు బిగుసుకుంటోంది. ఈ క్రమంలో విద్యుత్ ఒప్పందాలకు సంబంధించిన నోటీసులు రావడంత కలవర పెడుతోంది .బీఆర్ఎస్‌కు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతుండడంతో ఆ పార్టీ నేతలు పక్క చూపులు చూస్తున్నారు. ఇప్పటికే చాలా మంది పార్టీని వీడి అధికార కాంగ్రెస్‌లో చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో ఘోర ఓటమి, తాజా నోటీసుల నేపథ్యంలో మరికొందరు అధికార కాంగ్రెస్‌తోపాటు, కేంద్రమో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. కేసీఆర్, కేటీఆర్ అరెస్ట్ అయితే పార్టీకి భవిష్యత్తు ఉండదన్న ఉద్దేశంతో పార్టీ వీడేందుకు చాలా మంది సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- బడిబాటతో ప్రభుత్వం పాఠశాలలకు పునరుజ్జీవం
- ఆంగ్ల, డిజిటల్ బోధనలతో ప్రపంచంతో పోటీ
- పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ.




**జయభేరి, మేడిపల్లి :**

వేసవి సెలవుల అనంతరం ఈరోజు నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థిని, విద్యార్థులకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరుమన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పాఠశాలను బలోపేతం చేయడం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించి అదనపు తరగతి గదుల నిర్మాణం, డిజిటల్ క్లాస్ రూమ్స్, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్, డ్రింకింగ్ వాటర్, ఆంగ్లంలో భోదన, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, కంప్యూటర్ విద్య మొదలైన అనేక సదుపాయలు కల్పించడం ద్వారా ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా మెరుగైన ఉత్తమ ఫలితాలు లభించాయి. గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల స్ఫూర్తితో నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాలల్లో చేర్పించడం ద్వారా జరిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుంది. ఈ అవకాశన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండటంతో విద్యార్థుల కొరకు అవసరమైతే విద్యా వాలంటీర్లను నియమించే బాధ్యత తీసుకుంటామని అలాగే స్వీపింగ్, పారిశుధ్య నిర్వహణ కొరకు ప్రత్యేకంగా మున్సిపల్ సిబ్బంది ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చరాజు, కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు బండారి రవీందర్, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, అలవాల దేవేందర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## ఏపీ సీఎం గా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు

**జయభేరి, దేవరకొండ :**

నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా దేవరకొండ పట్టణంలో చంద్రబాబు నాయుడు అభిమానులు బాణాసంచాలు పెలుస్తూ, స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేసారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు, రాష్ట్రవిభజన తరువాత రెండు సార్లు, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అరుదైన ఘనతను సాధించారు. మొన్నటి వరకు మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చరిత్రను తిరగరాస్తూ తాజాగా నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల మురళీ, చింతల వాసు, నీల సుమన్, టీఎన్ఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ జర్పుల జగన్ నాయక్, గార్లపాటి శ్రీనివాస్, బ్రహ్మ చారి, కాండే సత్యం, దొడ్డి శ్రీను, పురుషోత్తం, రాజశేఖర్ జూలూరు శ్రీధర్ (వెంకటం పేట) తదితరులు పాల్గొన్నారు.

## కేతపల్లి బాలమ్మ అత్యాచారానికి గురైన పెద్దమను పరామర్శించిన చందు నాయక్



**జయభేరి, చందంపేట :**

చిత్రియాల గ్రామంలో అతీ క్రూరంగా కేతపల్లి బాలమ్మ అత్యాచారం గురైంది. ఈ విషయం జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ తెలియజేయడంతో హటాహుటిన తన సభ్యులతో వచ్చి బాలమ్మ ను పరామర్శించడం జరిగింది వారు మాట్లాడుతూ.. కేతపల్లి బాలమ్మ 85 సంవత్సరాలు నిండిన పండు ముసలమ్మ అని చూడకుండా అతి దారుణంగా అత్యాచారం చేయడం దారుణం అని అన్నారు. ఇట్టి విషయాన్ని అధికారులు పట్టించుకోకుండా మాకేమి ఎరగనట్టు నిర్లక్ష్యం వహించడం దారుణమని అన్నారు అగ్రకులాలకు ఒక న్యాయం దళితులకు ఒక న్యాయం అత్యాచారం చేసిన అతని ని అరెస్టు చేసి రోడ్డుపై తీసుకువచ్చి అందరి ముందు షూట్ చేసి చంపాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనియెడల కుల సంఘాలతో గిరిజనులు దళితులు ఏకమై రాస్తారోకలు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా దారుల నుండి పార్కు స్థలానికి రక్షణ కల్పించాలి

- సాయిప్రియ పార్కు స్థలాన్ని కాపాడండి
- అభివృద్ధి పరచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి
- కమీషనర్ ను కలసి వినతి పత్రం ఇచ్చిన సాయి ప్రియా కాలనీ వాసులు



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని రోడ్ నంబర్ రెండులోని రెండు వేల గజాల పార్కు స్థలాన్ని కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ కమీషనర్ త్రిలేశ్వర్ కు సాయిప్రియా కాలనీ వాసులు, తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో వినతిపత్రం అందించారు. అదే విదంగా గతంలో పార్కు స్థలంలో ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇచ్చి మరలా రద్దు చేసిన విషయాన్ని కమీషనర్ ఆదారాలతో చూపించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారగోని ప్రవీణ్ సాయి ప్రియా కాలనీ అధ్యక్షులు కమలాకర్ మాట్లాడుతూ.. సాయి ప్రియ నగర్ రోడ్ నెంబర్ 2లోని రెండువేల పార్కు స్థలంలో కార్పోరేషన్ అధికారులు పొరపాటున ఇచ్చిన స్థలంలో కొందరు కబ్జా దారులు నిర్మాణాలు చేయడానికి ప్రయత్నించడంతో కాలనీ వాసుల ఫిర్యాదు, వార్త పత్రికలలో వచ్చిన కథనాలతో స్పందించిన అధికారులు తప్పును తెలుసుకొని ఇంటి నిర్మాణాల పర్మీషన్ రద్దు చేసి పార్కు స్థలమని బోర్డు నాటారని గుర్తుచేశారు. దీనిపై కబ్జాదారులు కోర్టుకు వెళ్ళారని, వారికి బదులుగా కార్పోరేషన్ నుండి కోర్టులో కౌంటర్ దాఖాలు చేయాలని కోరారు. పార్క్ స్థలం ప్రక్కన ఉన్న ప్లాట్ నెంబర్ 359 సీసీ, ఈసీలు తీయగా ఓపెన్ స్థలమని స్పష్టంగా ఉందని ఈ ఆదారలు పూర్తిగా కమీషనర్ కు అందించినట్లు తెలిపారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పార్కును మాయం చేయడానికి ముప్పు పొంచి ఉందని, దయచేసి కబ్జా దారులకు సహకరించవద్దని కోరారు. కోట్ల రూపాయలు విలువ చేసే ఈ పార్క్ స్థలాన్ని కాపాడి ప్రజా అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ను కలిసిన వారు నారగోని ప్రవీణ్, కమలాకర్, వెంకట్ రెడ్డి, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో నిత్యం పర్యవేక్షిస్తూ...

**జయభేరి, మేడిపల్లి :**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న డి.జ్యోతి గారు బదిలీపై ఆదిబట్ల మున్సిపాలిటీకి వెళ్తున్న సందర్భంగా వారికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ త్రిళేశ్వర్ రావు పూల మొక్కను బహుకరరించి ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలియజేసారు. నగర అభివృద్ధిలో వారు అందించిన సేవలను కొనియాడుతూ ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... ప్రతి అధికారికి బదిలీలు సర్వసాధారణమని అయితే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ గా నగర ప్రజలకు విశిష్టమైన సేవలను అందించి మన్నలను పొందారని కొనియాడారు. కరోనా సమయంలో కోవిడ్ సెంటర్ నిర్వహణ, ఫివర్ సర్వే, కోవిడ్ వాక్సిన్, వంటి ఎన్నో కీలకమైన పరిస్థితుల్లో ప్రజలతో మమేకమై తనదైన శైలిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. CDMA, కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చే ప్రతిఒక్క ఆదేశాలను పాటిస్తూ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది సమన్వయంతో క్షేత్ర స్థాయిలో నిత్యం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నివేదికలను అందజేయడంతో కీలక భూమిక పోషించారనడంలో అతిషయోక్తి లేదు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5మంది కమీషనర్ లతో పనిచేసిన అనుభవంతో భారత 75వ వజ్రోత్సవాలు, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల వేడుకలను విజయవంతంగా నిర్వహించడం, స్వచ్ సర్వేక్షన్ లో భాగంగా స్వచ్ఛత లీగ్ వంటి కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలను భాగస్వామ్యం చేయడంతో నగర పాలక సంస్థకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. కష్టపడి పనిచేసే మనస్తత్వం, తన ద్రుష్టికి వచ్చిన ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో ప్రజల మన్నలను పొందారు. సిబ్బందితో కలుపుగోలుగా ఉంటూ కుటుంభంలో వ్యక్తిగా నిలిచారని సిబ్బంది తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బచ్చరాజు, కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్, అలవాల దేవేందర్, జావీద్ ఖాన్, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, AE బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## బడిబాట.. నాణ్యమైన విద్య...

**జయభేరి, కాప్రా :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతి యేడు నిర్వహించే బడిబాట కార్యక్రమంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ తిరుమల నగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అలాగే స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, నరసింహ, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## వేద సంస్కృత పాఠశాలలో సంస్కృత విద్య

- ఆసక్తి గల వారు 9985559791 సంప్రదించగలరు - నిర్వాహకులు



**జయభేరి, జూన్ 12 :**

మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపల్ పరిధిలోని శ్రీరామ భద్ర క్షేత్రంలోని వేద సంస్కృత పాఠశాల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబవుతోంది. ఇందులో భాగంగా కృష్ణ యజుర్వేదంతో పాటు సంస్కృత విద్య అధ్యయనానికి ప్రవేశాలు జరగనున్నాయి. ఉపనయనం జరిగి 12 సంవత్సరాల లోపు ఉండి లౌకిక విద్యను అభ్యసిస్తు పాఠశాలకు వెళ్తున్న వారికి ప్రతి రోజు సాయంత్రం కృష్ణ యజుర్వేదం మరియు సంస్కృత విద్యను బోధించనున్నారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలకు 9985559791 నంబర్ కు శ్రీరామ భద్ర క్షేత్రంలో సంప్రదించవచ్చునని సూచించారు.

## ఆర్థిక సాయం అందచేసి తాము ఉన్నామంటూ భరోసా

- అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



**జయభేరి, జూన్ 12:**

కష్టాల్లో తోడు ఉండి ఆదుకునే వారే నిజమైన స్నేహితులు. అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం యాడారం గ్రామానికి చెందిన సత్యనారాయణ శామీర్ పేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19992000 విద్యా సంవత్సరం లో 10వ తరగతి పూర్తి చేశారు. అయితే గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణ గత నెల 22న మృతి చెందారు. అయితే ఈ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితునికి అండగా నిలిచేందుకు ముందుకొచ్చారు. అనుకున్నదే ధ్యేయంగా అందరూ కలిసి స్నేహితుని కుటుంబానికి 50 వేల రూపాయలను అందచేశారు. అనంతరం స్నేహితుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నివాళులు అర్పించారు. ఏది ఏమైనా కష్ట కాలంలో ఆదుకొనే వారే నిజమైన స్నేహితులు అని నిరూపించారు పూర్వ విద్యార్థులు.

## మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును అందుకున్న బీసీ ఉద్యమ నేత చోల్లేటి భాస్కరాచారి



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణానికి చెందిన గాంధీ బజార్ వాసి అయినా చోల్లేటి భాస్కరాచారి జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణే నిర్వహించిన బహుజన వెస్టర్న్ రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా వెస్ట్రన్ ఇండియన్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ వారు అందించేటటువంటి అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీద బీసీ ఉద్యమ నేత చోల్లేటి భాస్కరాచారి మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును వారి చేతుల మీద అందుకున్నారు. గత 45 సంవత్సరాలుగా సామాజిక సేవ చేసినందుకు గాని అవార్డును గుర్తించి అందించారు. అవార్డును సెలెక్ట్ చేసినటువంటి సెలక్షన్ రాష్ట్ర కమిటీ మెంబెర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరైనారు అని తెలిపారు. బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సమాజక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేశానని తెలిపారు.

# రైతులు వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు అవలంభించాలి

- నర్మదా బయోకెమ్ లిమిటెడ్ డైరెక్టర్ హిమాలయ పటేల్
- లియోనియో రిసార్ట్ లో భూ మండల్ ఉత్పత్తి మార్కెట్ లో విడుదల

జయభేరి, జూన్ 12:

అన్నదాతలకు వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు పెంచుతూ మరియు అత్యాధునిక పరిష్కార మార్గాలను చూపుతున్న ఏకైక ఫర్టిలైజర్ కంపెనీ మునారా అగ్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెని అని నర్మదా బయోకెమ్ లిమిటెడ్ డైరెక్టర్ హిమలయ పటేల్ అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం బొమ్మరాశిపేటలోని లియోనియా రిసార్ట్స్ మునారా అగ్రో టెక్నాలజీస్ సీఈవో సిఎస్ఆర్ నాయుడుతో కలిసి భూమండల్ ఉత్పత్తిని మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మునారా ఆగ్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు రైతు సోదరులకు మూడు సంవత్సరాలుగా రైతులకు ప్రధాన ఎరువులు, సేంద్రీయ ఎరువులు, సూక్ష్మ పోషకాలు మరియు నీటిలో కరిగే ఎరువులను అందిస్తున్నారని చెప్పారు. అదే విధంగా భారతదేశంలోని నేలల్లో సేంద్రీయ కర్బనం తక్కువగా ఉండటం వలన మట్టిలో సూక్ష్మ జీవులు తక్కువగా ఉంటాయని, దీని ఫలితంగా మట్టి నాణ్యత కోల్పోతుందన్నారు.



అయితే మునారా వారు ఈ సమస్యను పరిష్కరించేందుకు భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా పులియబెట్టిన సేంద్రీయమైన భూమండల ఉత్పత్తిని ప్రవేశ పెట్టి రైతులకు అందజేయనున్నారని చెప్పారు. ఈ ప్రత్యేక ఎరువు ఎకరానికి నాలుగు నుంచి ఐదు బ్యాగులు వాడిన యెడల మట్టిలో నీటి సాంద్రత మరియు సూక్ష్మ జీవులు పెరిగి దిగుబడి పెరుగుతుందన్నారు. మునారా వారి ఎన్టాక్ ఈ ప్రత్యేక ఎరువు భారతీయ రైతుల కోసం స్విట్జర్లాండ్ నుంచి దిగుమతి చేసుకున్నామని అన్నారు.

ఇది నత్రజని మరియు సల్ఫర్ కలిగిన ఎరువు ఈ ఎరువులో డిఎంపిపి అనే సాంకేతికత ఉండటం వలన నేలలో నత్రజని 45 నుంచి 75 రోజులు వరకు పంటలకు అందిస్తుందన్నారు. మునారా వారి గోల్డ్ బ్లాక్ ద్రవరూప సేంద్రీయ ఎరువు ఈ ఎరువుని పంటలపై పిచికారి చేసిన యెడల వంట నాణ్యత మరియు దిగుబడి పెరుగుతుందని చెప్పారు. మునారా కంపెనీ సుస్థిర వ్యవసాయ అభివృద్ధికై నిరంతరంగా రైతులకు ఎరువులను అందజేయడమే కాకుండా తమ ఫార్మర్ సర్వీస్ సెంటర్ ద్వార రైతులకు అత్యాధునిక సూచనలు సాంకేతికతను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మునారా అగ్రో టెక్నాలజీస్ సీఈవొ సిఎస్ఆర్ నాయుడు. తదితరులు పాల్గొన్నారు.



## పూరి జగన్నాథ్ రథయాత్ర మహిళా విభాగం కమిటీ ఏర్పాటు

జయభేరి, దేవరకొండ :

శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో పూరి జగన్నాథ్ రథయాత్ర మహిళా విభాగం కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి చైర్మన్, నీలా పాండరయ్య, అధ్యక్షులు, చిదెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేశ్వర్లు, కోశాధికారి, పెండెకర్ నాగేశ్వరరావు, తాడిశెట్టి సుదర్శన్, సముద్రాల ప్రభాకర్, బిక్కుమల్ల లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని పూరి జగన్నాథ్ రథయాత్ర మహిళా చైర్మన్ చేరిపల్లి విజయలక్ష్మి, కో చైర్మన్ గోవింద్ శైలజ, అధ్యక్షులు గుమ్మడవల్లి మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి మోర శ్రీదేవి, కోశాధికారి బెలిదే మాధవి , ఉపాధ్యక్షులుగా ఆలంపల్లి పద్మ, శ్రీదేవి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరితోపాటు మరో 50 మంది మహిళలను కార్యదర్శులుగా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది తెలియజేసినారు.

## విజేతలకు బహుమతులను అందజేసిన

- BRS రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్



జయభేరి, దేవరకొండ :

బోడ్డుపల్లి (తూర్పుల్లి) గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ స్పెషల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ కు మొదటి బహుమతి ని 50,000/ వేల రూపాలను గెలుపొందిన జట్టుకు BRS రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొదిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ రేణు గౌడ్ ముదిగొండ మాజీ సర్పంచ్ రేపని ఇద్దయ్య, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులూ, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడకారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై సీఎం సానుకూలంగా స్పందించారని వెల్లడి

- లక్ష్మాపూర్ గ్రామ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన గ్రామ యువ నాయకులు క్యాతం మధుకృష్ణ



జయభేరి, జూన్ 12:

మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామ యువ నాయకులు క్యాతం మధుకృష్ణ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి లక్ష్మాపూర్ గ్రామం లోని రెవెన్యూ సమస్యలను వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు. అనంతరం క్యాతం మధుకృష్ణ మాట్లాడుతు గత ఏడేళ్లుగా లక్ష్మాపూర్ గ్రామం లోని రైతులు నక్ష లేక ఇబ్బందులు పడుతున్నారని రికార్డు సరిగా లేక రైతులు రైతుబంధు, రైతుభరోసా లాంటి పథకాలకు అనర్హులుగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో సిఎం కేసిఆర్ గ్రామస్థులకు ఇచ్చిన మాట ప్రకారం రీసర్వే చేస్తానని హామీ ఇవ్వగా అది నెరవేరలేదని చెప్పారు. అలాగే నక్ష లేకపోవడంతో అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని సిఎం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ఇక మూడుచింతలపల్లి మండల కేంద్రంగా ఏర్పడిన పక్కా భవనాలు లేవని లక్ష్మాపూర్ లో ప్రభుత్వ భూమి ఉందని ఈ ప్రాంతంలోనే ప్రభుత్వ భవనాలను ఏర్పాటు చేసి లక్ష్మాపూర్ మూడుచింతలపల్లి మండలంగా ప్రకటించాలని సిఎంను కోరానని తెలిపారు. అయితే దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఈ అంశం తన దృష్టిలో ఉందని గతంలో నేను ఆ ప్రాంతంలో బస చేశానని చెప్పారని తెలిపారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి త్వరలో సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని హామీ ఇచ్చినట్లు మధుకృష్ణ తెలిపారు.

## మెరుగైన ఫలితాలు రావాలి

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్:

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్ఫూర్తివంతమైన ఫలితాలు ఇస్తున్నారని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ ను తార్నాక డివిజన్ లోని జమా ఈ ఉస్మానియా ఓయూ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పంపిణీ చేసారు. శ్రీలత మాట్లాడుతూ.. పాఠశాలలో శానిటేషన్ మరియు టాయిలెట్ పరిశుభ్రత కోసం జీహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులతో ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ విద్యార్థులకు చదువుకోవడానికి మంచి వాతావరణం కలిగేలా చూస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే ఈరోజు వివిధ రంగాల్లో గొప్ప స్థాయిలో ఉంటూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు కూడా బంగారు భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఓయూ పరిధిలో ఉన్న తొమ్మిది బస్తీల్లో నివసిస్తున్న ఇంకా మరేంతో మంది పేద విద్యార్థులకు ఈ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యనందిచాలని, మెరుగైన ఫలితాలు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులు ఉచిత సదుపాయాలను వినియోగించుకోవాలి

జయభేరి, దేవరకొండ :

విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించే ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల పాఠ్య పుస్తకాలు మరియు యూనిఫాం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,విద్యార్థినీ, విద్యార్థులకు దుస్తులు,పుస్తకాలు పంపిణీ చేశారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు తాగునీరు, తరగతి గదులకు మరమ్మతులు, విద్యుద్దీకరణ, ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లకు



అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు నిరుపయోగంగా ఉన్న వాటిని తిరిగి వినియోగంలోకి తేవడం, బాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్లు నిర్మించడం తదితర చర్యలు తీసుకుంటున్నారు.తదితర మౌలిక సదుపాయాలు కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో వెలాదిగా మూతపడిన ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పూర్వ వైభవం తీసుకురావడం జరుగుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ జాన్ యాదవ్, జడ్పీటీసీ మార్పాకుల అరుణ సురేష్ గౌడ్, మండల విద్యాధికారి మాతృ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,పట్టణ పార్టీ అధ్యక్షులు యునుస్, ప్రిన్సిపల్ బేరి రెబాక,ఉపాధ్యాయ బృందం ఎం.విజయలక్ష్మి, వి మధుబాల, డి శోభారాణి, సునంద తదితరులు పాల్గొన్నారు.



## పుస్తకాలను,యూనిఫాంలను పంపిణీ చేసిన కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

జయభేరి, చింతపల్లి :

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల వీ.టి నగర్ జిల్లా ఉన్నత పాఠశాలలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, యం.పి.పి కొండూరు భవాని పవన్ కుమార్ లు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం లను విద్యార్థులకు అందజేశారు.




ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం సాదించిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ప్రభుత్వ విద్యా రంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు..గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు మన ఊరు మన బడి పథకంతో ఇంగ్లీష్ మీడియాం విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత కేసీఆర్ గారికి దక్కుతుందని ఆమె అన్నారు.గత తెలంగాణ ప్రభుత్వంలో విద్యార్థుల సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి కొండూరు భవాని పవణ్ కుమార్,యం.పి.డి.ఓ సుజాత,యం.ఇ.ఓ గురువారావు,బిఆర్ఎస్ నాయకులు బాదేపల్లి నిరంజన్,ఆకుతోట నర్సింహ్మా,మల్లోజు గోపి,జిట్ట జగన్,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి బిగ్ షాక్

జయభేరి, మేడ్చల్ జూన్ 12:

బీఆర్ఎస్ మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి బిగ్ షాక్ తగిలింది. సుచిత్ర పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 82లో ఉన్న ల్యాండ్ 33 గుంటల స్థలం మల్లారెడ్డి కాదని రెవిన్యూ అధికారులు తేల్చారు. ఈ మేరుకు బుధవారం హైకోర్టుకు రెవెన్యూ అధికారులు నివేదిక అందజేశారు. సైబరాబాద్ పోలీసులకు సర్వే రిపోర్ట్ ను పంపించారు.అయితే.. దశాబ్ద కాలంగా అది తన భూమి అపి మల్లారెడ్డి అంటున్నారు. సర్వే నెంబర్ 82లో ఉన్న ల్యాండ్ పై 15 బాధితులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సర్వే చేపట్టిన రెవిన్యూ అధికారులు.. ఆ భూమిని మల్లారెడ్డి కబ్జా చేసినట్లు తేల్చారు.

## నీరు, విద్యుత్ విషయంలో కాంగ్రెస్ విఫలం



జయభేరి, సూర్యాపేట:

విద్యుత్ కొనుగోళ్ళు, కాళేశ్వరం ప్రోజెక్టుల విచారణపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పందించారు. విచారణ కమీషన్లు వాటి పని అవి చేసుకుంటాయి. ప్రభుత్వం ఎందుకు లీకులు ఇస్తుంది..? కాళేశ్వరంలో నీళ్ళు నిలిపి సాగునీరు అందించకుండా తప్పు చేస్తున్నారు. నీళ్ళు, విద్యుత్ విషయంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. పత్తి విత్తనాల కొరతలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉంది. పత్తి విత్తనాల బ్లాక్ దందాలో ఓ మంత్రి పాత్ర ఉంది. ఆధారాలు రాగానే త్వరలో పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడిస్తాం. కమీషన్ల విచారణ పేరుతో రైతు రుణమాఫీపై దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్ ప్రయత్నమని ఆరోపించారు.




# పెళ్లి బాజా మోగనుంది

బాలీవుడ్ అగ్ర కథానాయిక సోనాక్షి సిన్హా పెళ్లి వార్తలు సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. బాలీవుడ్ నటుడు జహీర్ ఇక్బాల్‌తో ఈ భామ కొంతకాలంగా ప్రేమలో ఉందని ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో ఈ జంట ఈ నెల 23న పెళ్లిపీటలెక్కబోతున్నారని బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. అయితే తన పెళ్లి విషయం గురించి స్పందించడానికి సోనాక్షి సిన్హా నిరాకరించింది. తన తల్లిదండ్రులు కూడా పెళ్లి గురించి ఇంతలా అడగటం లేదని, సమయం వచ్చినప్పుడు తానే అన్ని విషయాలను వెల్లడిస్తానని తెలిపింది.

విశ్వసనీయ సమాచారం మేరకు ఈ జంట వివాహం నిశ్చయమైనట్లు తెలిసింది. ముంబయి శివారులోని విలాసవంతమైన రిసార్ట్‌లో పెళ్లి జరగనుందని సమాచారం. 'డబుల్ ఎక్స్‌ఎల్' చిత్రంలో ఈ జంట కలిసి నటించారు. ఆ సినిమా సెట్స్‌లోనే వారిద్దరి మధ్య ప్రేమ చిగురించిందని, గత ఏడాది కాలంగా ఈ జంట ముంబయిలో సహజీవనం చేస్తున్నారని అంటున్నారు. ఇటీవల విడుదలైన 'హీరామండీ' సిరీస్‌తో సోనాక్షి సిన్హా మంచి విజయాన్ని దక్కించుకుంది.



# నా వైపు చూస్తూ.. డాక్టర్ అని అరుస్తున్నారు

తెలుగులో సక్సెస్ కోసం ప్రయత్నించిన ఉత్తరాది భామల్లో ఒకరు కృతి కర్బందా. అక్కినేని సుమంత్‌తో కలిసి బోణీ. సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది. పవన్ కల్యాణ్ నటించిన తీన్మార్ సినిమాలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్‌లో మెరిసిన ఈ భామ ఇండస్ట్రీలో తన 15 ఏండ్ల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఓ భావోద్వేగ సందేశాన్ని అందరితో షేర్ చేసుకుంది. కెరీర్ తొలినాళ్లలో మరిచిపోలేని ఘటనను ఒకటి అభిమానులు, మూవీ లవర్స్‌తో షేర్ చేసుకుంది. నా టీనేజ్ నుండి మా అమ్మతో కలిసి షాపు నడిపేదాన్ని. షాపింగ్ చేయడం, డిజైన్ చేయడం, దుస్తుల ఎంపిక లాంటి వాటికి మేము చాలా సమయం కేటాయించేవాళ్లం. అయితే నా కన్నడ చిత్రం గూగ్లీ రిలీజైన కొన్ని రోజుల తర్వాత నేను ఎప్పటిలాగే షాపులోకి వచ్చాను. అప్పుడంతా బాగానే ఉంది. కానీ నేను షాపు నుంచి వెళ్లేటప్పుడు వందలాది మంది బయట ఉన్నారని గుర్తించాను. జనాలు చుట్టూ నిలబడి నా వైపు చూస్తూ.. డాక్టర్ అని అరుస్తున్నారు. నా కళ్లను, చెవులను నేనే నమ్మలేకపోయాను. నేను చాలా పొంగిపోయా. మా నాన్న చేయి పట్టుకుని పార్కింగ్‌కి వెళ్దాం నాన్న.. మనం బయలుదేరాలని చెప్పాను. నా ప్రయాణం టీనేజర్ నుంచి యాక్టర్‌గా, స్టార్‌గా చాలా త్వరగా జరిగిపోయింది. దీంతో నేను రెప్ప వేసేందుకు భయపడ్డా. ఆ తర్వాత నా జీవితం మారిపోయిందంటూ సుదీర్ఘ సందేశాన్ని రాసుకొచ్చింది కృతి కర్బందా. ఈ బ్యూటీ ప్రస్తుతం రెండు హిందీ సినిమాల్లో నటిస్తోంది. వీటిలో ఒకటి షూటింగ్ పూర్తి చేసుకోగా.. మరొకటి చిత్రీకరణ దశలో ఉంది.





# 'పుష్ప 2' వాయిదా.. కారణం అదేనా!

ప్రస్తుతం టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రాలలో పుష్ప ఒకటి. బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రైజ్' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతుంది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌తో పాటు ఫస్ట్ సింగిల్ సూసేకి అగ్గి రవ్వ సాంగ్ సోషల్ మీడియాలో దూసుకుపోతున్నాయి. ఇక ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు మేకర్స్. తాజాగా ఈ మూవీ విడుదల తేదీ వాయిదా పడనున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీ షూటింగ్ జూన్ ఎండింగ్ నాటికి ముగించాలని అల్లు అర్జున్ ఆర్డర్ వేసినట్లు సమాచారం. అయితే షూటింగ్ పూర్తి కావడానికి ఇంకో నెల సమయం పడుతుందని. ఇప్పటికే కొన్ని ఎపిసోడ్‌లను సుకుమార్ రీడిజైన్ చేసినట్లు తెలుస్తుంది. దీంతో ఈ షూటింగ్ ఎఫెక్ట్ పడినట్లు సమాచారం. మరోవైపు వీఎఫ్ఎక్స్ వర్క్ విషయంలో సుకుమార్ కన్విన్స్ కాకపోవడంతో అవి పూర్తి కావడానికి ఎక్కువ సమయం పడుతుందని తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com